www.apteachers.in

తెలుగు తోట - 2

రెండవ తరగతి

పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

కె. వెట్రిసెల్వి ఐ.ఎ.ఎస్
ప్రత్యేక అధికారిణి
పాఠశాల విద్య
ఆంధ్రప్రదేశ్

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ
ఆంధ్రప్రదేశ్

డి. మధుసూదన రావు
సంచాలకులు
ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్

సంపాదక వర్గం

డా. డి. చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ప్రధానాచార్యులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్.

డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ఆచార్యులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,

డా. పరిమి రామనరసింహం
విశ్రాంత తెలుగు ఆచార్యులు, కేంద్ర విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. కడిమెళ్ళ వరప్రసాద్
విశ్రాంత తెలుగు పండితులు, నర్సాపురం, పశ్చిమగోదావరి.

శ్రీ ఆలూరు శిరోమణిశర్మ
విశ్రాంత తెలుగు పండితులు, నెల్లూరు

గౌరవ సలహాదారులు

శ్రీ వాడ్రేవు సుందరరావు విశ్రాంత అధ్యాపకులు, తణుకు
డా. సి.ఎ. ప్రసాద్ నయీతాలిం జాతీయ కమిటీ సభ్యులు
శ్రీ సి.వి. కృష్ణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు, కృష్ణా జిల్లా

సమగ్ర శిక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

www.apteachers.in

© Government of Andhra Pradesh, Amaravati

First Published 2020

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

సమగ్ర శిక్షా, పాఠశాల విద్య

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

www.apteachers.in

ముందుమాట

జ్ఞానానికి మాధ్యమం భాష. విజ్ఞాన విస్తరణకు వాహిక భాష. శిశువు శారీరక వికాసానికి తల్లిపాలు తోడ్పడినట్లుగా మానసిక వికాసానికి తోడ్పడేది మాతృభాష. శ్వాసలాంటి భాషను పిల్లలు సహజంగానే నేర్చుకుంటారు. తల్లిపాలు జీర్ణం చేసుకున్నంత తేలికగా అవగాహన చేసుకోగలరు. అలా సహజంగానే మాతృభాష అలవడే పిల్లల్లో భాషా సామర్థ్యాలన్నీ పెంపొందే విధంగా బోధించడంలో ఉపాధ్యాయులకు, నేర్చుకోవడంలో విద్యార్థులకు దోహదపడే సాధనం పాఠ్యపుస్తకం.

నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం 2009, జాతీయ నూతన విద్యావిధానం ఎన్ఇపి–2019 సూచించిన విధంగా బాలలందరికీ అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు, బాలల సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికలు దోహదపడేందుకు అనుకూలంగా ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకై భాషాబోధనా లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరిగింది.

భాషాబోధనా లక్ష్యాలకు అనుగుణంగా నూతన పాఠ్యపుస్తకాలు పిల్లలు ఆడుతూ, పాడుతూ, స్వేచ్ఛగా మాట్లాడుతూ ఆనందంగా భాషను నేర్చుకునేవిధంగా సన్నివేశ పద్ధతిలో రూపొందించబడ్డాయి. ప్రతి పాఠం చక్కని సన్నివేశ చిత్రంతో ప్రారంభవవుతుంది. అట్లాగే ఉత్తమ సాహిత్యకారులు రచించిన అభినయ గేయాలతో పాఠాలు ప్రారంభం కావడం విశేషం.

'ఇవి చేయండి' శీర్షికతో వినండి – మాట్లాడండి, చదవండి, రాయండి, సృజనాత్మకత వంటి భాషా సామర్థ్యాలను సాధించేందుకు ఆట, పాట, మాట, కథలు, చిత్రకథలు, సన్నివేశాలు, సంఘటనల రూపంలో ఆసక్తికరమైన అభ్యాసాలను రూపొందించడం మరో విశేషం. అంతేకాకుండా పాఠ్యపుస్తకం పాఠాల సంఖ్య, పేజీల సంఖ్య తగ్గిస్తూ ఆకర్షణీయమైన చిత్రాలతో పిల్లలు ఇష్టపడే విధంగా రూపొందించబడింది.

పాఠ్యపుస్తకానికి అనుబంధంగా భాషాసామర్థ్యాల సాధనకై ప్రత్యేకంగా అభ్యాసం కొరకు **సాధన** అనే పేరుతో ఆలోచనాత్మకమైన, ఆచరణీయమైన, ఆసక్తికర అభ్యాసాలతో ఆడుతూ, పాడుతూ నేర్చుకునేలా, వ్యక్తిగత, జట్టుకృత్యాలతో రూపొందించడం మరో ప్రత్యేకత.

రెండవ తరగతిలోకి ప్రవేశించిన బాలలను తరగతి సంసిద్ధులను చేయడానికి ఒకటవ తరగతికి సంబంధించిన పునశ్చరణ పాఠాలను జోడించడం మరో ఆకర్షణ.

పిల్లల పరిసరాలలోని సామాజిక నేపథ్యాలనే పాఠ్యాంశాలుగా మార్చి పిల్లల సామర్థ్యాలు, పిల్లల ఆసక్తులు, పర్యావరణ స్పృహ, సంస్కృతి, సంప్రదాయాలు, సృజనాత్మకత, మానవసంబంధాలు, హాస్యం, యాత్రానుభవం, నైతిక విలువలకు పెద్దపీట వేసి చక్కటి ఇతివృత్తాలతో పాఠాలు రూపొందించ బడ్డాయి. బద్దెన రాసిన సుమతీ శతకపద్యాలను 'పద్యరత్నాలు' శీర్షికతో రెండవ తరగతిలో నేర్పించడం మరో ప్రత్యేకత. పాఠ్యపుస్తక తాత్వికతను అర్థంచేసుకొని, అర్థవంతమైన బోధనకు సహకరించేలా ఉపాధ్యాయులకు కరదీపికను కూడా అందిస్తున్నాం.

పాఠ్యపుస్తకాన్ని సమర్థంగా ఉపయోగించడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైనది. భాషాసామర్థ్యాల సాధనకు కేవలం పాఠ్యపుస్తకానికే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, భాషావనరులను, పఠనసామగ్రిని వినియోగించుకుని బోధనాభ్యసన ప్రక్రియలను చేపట్టాలని ఉపాధ్యాయులందరినీ కోరుతున్నాం.

మునుపెన్నడు లేనివిధంగా విద్యలో వినూత్న మార్పులు తీసుకురావడానికి నూతన పాఠ్యపుస్తకాలను ప్రతిష్ఠాత్మకంగా రూపొందించడానికి స్వయంగా పూనుకుని మార్గదర్శనం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు. కని విని ఎరుగని రీతిలో పాఠ్యపుస్తక రూపకల్పనలో ప్రత్యక్షంగా సూచనలు చేసి, సమీక్షలు నిర్వహించి, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యత గల పాఠ్యపుస్తకాల తయారీకి దిశానిర్దేశం చేసిన పాఠశాల విద్యాశాఖామాత్యులు గౌరవనీయులైన డా॥ ఆదిమూలపు సురేష్‌గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనలో దిశానిర్దేశం చేసిన పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, ఐ.ఎ.ఎస్ గారికి, సలహాలు, సూచనలు ఇచ్చిన పాఠశాల విద్య కమీషనర్ శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐ.ఎ.ఎస్.గారికి, ఆంగ్ల మాధ్యమ ప్రత్యేక అధికారిణి కె. వెట్రిసెల్వి, ఐ.ఎ.ఎస్.గారికి, అకడమిక్ అడ్వైజరీ బోర్డు సభ్యులకు, సంపాదక బృందానికి, సలహాదారులకు, విషయనిపుణులకు, పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, లే అవుట్ డిజైనింగ్ చేసినవారికి, చిత్రకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ పాఠ్యపుస్తకం పిల్లల భవిష్యత్తుకు అవసరమైన భాషాపాటవాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం. ఈ పాఠ్యపుస్తకంపై సూచనలను, సలహాలను ఆహ్వానిస్తున్నాం.

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

www.apteachers.in

వందే మాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందే మాతరం వందే మాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం వందే మాతరం
శుభ్రజ్యోత్స్నపులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందే మాతరం.

మా తెలుగు తల్లి

– శంకరంబాడి సుందరాచారి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం – నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ! జై తెలుగు తల్లీ!

www.apteachers.in

జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే!

భారత భాగ్యవిధాతా!

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,

ద్రావిడ, ఉత్కళ, వంగా!

వింధ్య, హిమాచల, యమునా, గంగా!

ఉచ్ఛల జలధి తరంగా!

తవ శుభనామే జాగే!

తవ శుభ ఆశిష మాఁగే

గాహే తవ జయగాథా!

జనగణ మంగళదాయక జయహే!

భారత భాగ్య విధాతా!

జయహే! జయహే! జయహే!

జయ జయ జయ జయహే!!

ప్రతిజ్ఞ

– పైడిమర్రి వెంకటసుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికై సర్వదా నేను కృషి చేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను. జంతువులపట్ల దయతో ఉంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.

వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

www.apteachers.in

పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్నవారు

అగుదూరి సరళమ్మ
ఉపాధ్యాయిని
పి.జె.ఆర్. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, సి.కె.పల్లి, చిత్తూరు

సాగి వెంకట రవిప్రసాద్ LFL HM
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (D.W)
మల్లవోలు, మాచవరం మండలం, గుంటూరు

బూసురోతు రాజేశ్వర రావు
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
వాడపాలెం, గార మండలం, శ్రీకాకుళం

కొచ్చెర్ల శేషగిరిరావు
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
ఉప్పరవానిపేట, గార మండలం, శ్రీకాకుళం

యర్రబోని సుశీలమ్మ
ఉపాధ్యాయిని
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
గూడూరుపల్లి, పుంగనూరు మండలం, చిత్తూరు

కలమట సోమేశ్వర రావు
ఉపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
జె.ఆర్.పురం, రణస్థలం మండలం, శ్రీకాకుళం

కోసూరి రవికుమార్, LFL HM
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
(ST కాలనీ), దాచేపల్లి - దాచేపల్లి మండలం, గుంటూరు

కోనంకి సంజీవరావు
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
చినారికట్ల (జనరల్), కొనకనమిట్ల మండలం, ప్రకాశం

డా॥ అవ్వారి భద్రావతి
ఉపాధ్యాయిని
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
మెయిన్, మన్నవ, పొన్నూరు మండలం, గుంటూరు

గజ్జెల దుర్గారావు
ఉపాధ్యాయులు
మం.ప. ప్రాథమికోన్నత పాఠశాల,
చెరువు మాదవరం, జి.కొండూరు మండలం, కృష్ణా

ఆళ్ళ వరహా గణేశ్
ఉపాధ్యాయులు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
కొండకొప్పాక, అనకాపల్లి మండలం, విశాఖపట్నం

సయ్యద్ ఖాసీం
ఉపాధ్యాయులు
మం. ప. ప్రాథమికోన్నత పాఠశాల,
కొటికలపూడి, ఇబ్రహీంపట్నం, కృష్ణా

నక్కా డేవిడ్ రాజు
ఉపాధ్యాయులు
మం.ప.ప్రా. పాఠశాల నెం.1, గోపాలపురం,
రావులపాలెం మండలం, తూర్పు గోదావరి జిల్లా

విషయనిపుణులు, సమన్వయకర్తలు

డా. టి.వి.ఎస్. రమేష్
పాఠ్యపుస్తకాల సమన్వయకర్త
విద్యాప్రణాళిక పాఠ్యపుస్తక విభాగము,
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

శ్రీనివాసుల రఘురామ్
తెలుగు పాఠ్యపుస్తక సమన్వయకర్త
మం.ప. ఆ. ప్రా. పాఠశాల, పేరేచెర్ల,
మేడికొండూరు, గుంటూరు

సాంకేతిక సహాయకులు, విషయ నిపుణులు

డా. వేంపల్లి గంగాధర్
జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ముద్దనూరు,
వై.ఎస్.ఆర్. కడప

వంగీపురం స్వర్ణలత
ఎస్.పి.పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల, తాళ్ళపూడి,
పశ్చిమగోదావరి

మూల తాతయ్య
గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల,
కిల్లోయి, మందాస, శ్రీకాకుళం

చిత్రకారులు

ఉత్తమ్

లే అవుట్ డిజైనింగ్

స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్

www.apteachers.in

ఉపాధ్యాయులకు సూచనలు

- అమ్మ భాషలోని మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ ఆడుతూ, పాడుతూ, మాట్లాడుతూ ఆనందంగా భాష నేర్చుకోవడం అనే లక్ష్యంతో ఈ పాఠ్యపుస్తకం రూపొందించబడింది.
- పిల్లలు వినడం, ఆలోచించి మాట్లాడడం, ధారాళంగా చదవడం, అర్థంచేసుకొని సొంతమాటల్లో చెప్పడం, భావాన్ని గ్రహించడం, రాయడం, సృజనాత్మక వ్యక్తీకరణ వంటి సామర్థ్యాలను సాధించడానికి వీలుగా ఈ తెలుగు పాఠ్యపుస్తకం రూపొందింది.
- ప్రతి పాఠమూ చిత్రంతో కూడిన సన్నివేశంతో, గేయము లేదా గేయ కథతో ప్రారంభమౌతుంది.
- ప్రతి పాఠంలో కూడా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం వంటి సామర్థ్యాలకు సంబంధించిన అభ్యాసాల వద్ద ప్రత్యేక చిత్రాలు (లోగోలు) ఉన్నాయి.
- పాఠాన్ని ప్రారంభించేముందు చిత్రం ఆధారంగా పిల్లలచేత మాట్లాడించాలి. ఆలోచింపచేసే ప్రశ్నలు అడగాలి.
- ఆ తర్వాత పాఠాన్ని బోధించాలి. గేయాలను చెప్పడానికి ముందుగానే గేయాన్ని చార్టుమీద, లేదా బోర్డుమీద రాయాలి. ఉపాధ్యాయులు చదివి వినిపించాలి. పిల్లలచేత పలికించాలి. అభినయంతో పాడేలా అభ్యాసం కల్పించాలి.
- గేయం / పాట... దీనిలో నేర్పాల్సిన గుణింతాలను, ఒత్తులను పిల్లలచేత గుర్తింపజేయాలి. అలాగే అక్షరాలను స్పష్టంగా పలకడం, చదవడం, రాయడం చేసేలా అభ్యాసం కల్పించాలి.
- పాఠంలో నేర్పిన గుణింత అక్షరాలను గుణింతాల పట్టికలో గుర్తింపజేయాలి.
- వినడం, మాట్లాడడం వంటి కృత్యాలను పూర్తి తరగతి గది కృత్యంగా నిర్వహించాలి. అందరు పిల్లలూ స్వేచ్ఛగా మాట్లాడేలా ప్రోత్సహించాలి.
- చదవడం, రాయడం అభ్యాసాలను జట్టు కృత్యాలుగా నిర్వహించాలి. వ్యక్తిగతంగా రాసేలా ప్రోత్సహించాలి.
- చదవడం, రాయడం నేర్పడానికి అవసరమైన వర్ణమాల, పదజాల పట్టికల వంటివాటిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి. బోధనాభ్యసన ప్రక్రియల్లో వినియోగించాలి.
- చదవడం, రాయడం అభ్యాసాలకు సంబంధించిన సూచనల గురించి పిల్లలకు అవగాహన కల్పించాలి. పిల్లలు వీటిని వ్యక్తిగతంగా రాసేలా చూడాలి.
- తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలచేత సాధనలో అభ్యాసాలు చేయించాలి. ప్రతిరోజూ పిల్లలచేత పదాలను రాయించాలి. ఉక్తలేఖనం చెప్పాలి.
- ఈ పాఠ్యపుస్తకం పదపద్ధతిలో రూపొందించినందువల్ల గుణింత, ఒత్తు పదానికి సంబంధించి చిత్రంతో కూడిన పాఠాలు ఉంటాయి. సందర్భోచితంగా అర్థవంతమైన ప్రక్రియ ద్వారా పరిచయం చేశారు. చివర వర్ణక్రమాన్ని పరిచయం చేశారు.
- పాఠ్యపుస్తకం ద్వారా వీలైనన్ని ఎక్కువ పదాలను పరిచయం చేయడానికి బదులు నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదవడం, రాయడం కోసం అభ్యాసాలు ఉన్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదజాల నిర్మాణం చేసేలా, వినియోగించేలా అభ్యాసాలు ఉన్నాయి.
- తరగతి ప్రారంభంలో పిల్లలు స్వేచ్ఛగా మాట్లాడడానికి, సంసిద్ధులను చేయటానికి సంసిద్ధతా పాఠాలు ప్రత్యేక పుస్తకంగా ఇవ్వబడుతున్నాయి. ఇవి సన్నివేశ చిత్రాలు, అభినయ గేయాలు, కథలు, చిత్రకథలు రూపంలో ఉన్నాయి. వీటిని చూపించి పిల్లలచేత మాట్లాడించాలి, పాడించాలి, రంగులు వేయించాలి.
- రెండవ తరగతి పూర్తయేసరికి పిల్లలు సరళ, గుణింత, ఒత్తు పదాలు చదవడం, రాయడం చేయగలుగుతారు. ఈ లక్ష్యసాధనకు ప్రణాళికాబద్ధంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.
- పాఠశాలలకు సరఫరా చేసిన బాలసాహిత్యం, వానచినుకులు, కథావాచకాలు, కథల కార్డుల వంటివాటిని అదనపు పఠనసామగ్రిగా వినియోగించాలి.
- ప్రతిరోజూ తెలుగు భాషాబోధనకు కేటాయించిన 85 ని॥ల సమయంలో పాఠ్యపుస్తకం, సాధన ఆధారంగా అభ్యాసాలను చేయిస్తే, గ్రంథాలయ పుస్తక పఠనం కోసం కేటాయించిన పీరియడ్‌లో వానచినుకులు పుస్తకాలను, బాలసాహిత్యాన్ని, అదనపు పఠన సామగ్రిని తప్పనిసరిగా వినియోగించాలి.
- పిల్లల అభ్యసనాన్ని పాఠ్యపుస్తకానికే పరిమితం చేయకుండా, వీలైనంత ఎక్కువగా పఠనసామగ్రిని, బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి భాషాసామర్థ్యాలను సాధింపజేయాలి.

www.apteachers.in

సాధించవలసిన సామర్థ్యాలు

I. వినండి - మాట్లాడండి

- పరిచితమైన కథలు, పాటలు, సంభాషణలు విని అర్థంచేసుకోవాలి.
- విన్న అంశం గురించి ఎవరు? ఏమిటి? ఎక్కడ? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలగాలి.
- సూచనలు విని అర్థం చేసుకొని ఆ ప్రకారం చేయగలగాలి.
- వింటున్నప్పుడు అక్షరాల మధ్య, ధ్వని భేదాలను గుర్తించగలగాలి.
- తెలిసిన, చూసిన వాటి గురించి స్వేచ్ఛగా మాట్లాడగలగాలి.
- చిత్రాల ఆధారంగా మాట్లాడగలగాలి. అనగా ఎవరున్నారు? ఏం జరుగుతుంది? ఏం చేస్తున్నారు? వంటి అంశాలు చెప్పగలగాలి.
- వర్ణమాల, సరళపదాలను, గుణింతాలను, ద్విత్వాలను, సంయుక్తాలను స్పష్టంగా పలకగలగాలి.

II. చదవండి

- గేయాలు, పాటలు వంటి వాటిలో వాక్యాలను గుర్తించగలగాలి.
- ఇచ్చిన అంశంలో గుణింత, ఒత్తు పదాలను వాటిలోని అక్షరాలను గుర్తించగలగాలి.
- పదాలలోని అక్షరాలను వర్ణమాల చార్టులో గుర్తించగలగాలి.
- సరళపదాలు, గుణింతాలను, ద్విత్వాలను, సంయుక్తాలను, సరళమైన వాక్యాలను ధారాళంగా, తప్పుల్లేకుండా చదవగలగాలి.
- చదువుతున్న పదాలలో గుణింత, ఒత్తు అక్షరాలను గుర్తించి గళ్ళలో రాయగలగాలి.
- చిత్రాలతో పదాలను జతచేయగలగాలి.

III. రాయండి

- నేర్చుకున్న అక్షరాలను ఉపయోగించి సొంతంగా పదాలను రాయగలగాలి.
- వర్ణమాల ఆధారంగా సరళపదాలు రాయగలగాలి.
- పట్టికల ఆధారంగా నూతన పదజాలాన్ని రాయగలగాలి.
- గుణింతాలను, ద్విత్వాలను, సంయుక్తాలను తప్పుల్లేకుండా, అందంగా రాయగలగాలి.
- ఉక్తలేఖనం రాయగలగాలి.

IV. సృజనాత్మకత

- గేయాలను అభినయంతో పాడాలి.
- చిత్రాలు గీసి, రంగులు వేసి పదాలు రాయగలగాలి.
- సూచనలకు తగిన విధంగా అభినయం చేయగలగాలి.

www.apteachers.in

విషయసూచిక

పాఠం	నేర్చుకోవలసినవి	గేయ రచయిత	నెల	పేజీ
సంసిద్ధత ప్రత్యేక పుస్తకం	అభినయ గేయాలు	బి.వి. నరసింహారావు రాయప్రోలు వామనమూర్తి గొల్లాపిన్ని సుబ్రహ్మణ్యశర్మ	జూన్ జులై	
1. వాన	(ా)	పాయల సత్యనారాయణ	ఆగష్టు	2-5
చిలకల్లారా చిలకల్లారా!	(ి , ీ)	గురజాడ అప్పారావు	ఆగష్టు	6-9
2. పూచినపూలు	(ు, ూ, ృ)	న్యాయపతి రాఘవరావు	సెప్టెంబరు	10-13
పరుగు పందెం	(ె , ే)	జై సీతారాం	సెప్టెంబరు	14-17
3. కొంటెకోతి	(ొ , ో)	కస్తూరి నరసింహమూర్తి	సెప్టెంబరు	18-21
ఏ ఊరెళదాం	(ై, ౌ)	నాగభైరవ ఆది నారాయణ	అక్టోబరు	22-25
4. అప్పడాలు-బజ్జీలు	(్ప , ్జ)	మూలం : శాంతి వనం	అక్టోబరు	26-29
సబ్బుబిళ్ళ	(్బ , ్ళ)	అలపర్తి వెంకట సుబ్బారావు	నవంబరు	30-33
5. చిచ్చుబుడ్డి	(్చ , ్డ)	పెద్దింటి సత్యనారాయణమూర్తి	నవంబరు	34-37
అరటిచెట్టు	(్గ , ్ట)	సంకలనం : సమతారావు	నవంబరు	38-41
6. అద్దాలబస్సు	(్ద , ్స)	బాలాంత్రపు రజనీకాంతరావు	డిసెంబరు	42-45
కొయ్యగుర్రం	(్య , ్ర)	వెలగా వెంకటప్పయ్య	డిసెంబరు	46-49
7. మొక్కజొన్న	(్క , ్న)	మూలం : కె. సభా	డిసెంబరు	50-53
అమ్మమ్మగారిల్లు	(్మ , ్త)	అలపర్తి వెంకట సుబ్బారావు	జనవరి	54-57
8. పాపనవ్వు	(్వ , ్ల)	వేటూరి ప్రభాకర శాస్త్రి	జనవరి	58-61
ఒత్తులబుట్ట	(ఒత్తుల పునశ్చరణ)	చింతా దీక్షితులు	ఫిబ్రవరి	62-65
9. మ్యావ్ మ్యావ్!	(్ , ద్విత్వ, సంయుక్తాల పరిచయం)	జై సీతారాం	ఫిబ్రవరి	66-69
కాల చక్రం	వారాలు, తిథులు, నక్షత్రాలు.		70	
♦ పద్యరత్నాలు	నైతికవిలువలు			71-72

సూచన: ప్రతి రెండు పాఠాలకు ఒక పద్యాన్ని నేర్పించండి

www.apteachers.in

W8Y2Q3

1 వాన

ా



వానలు వానలు వానలు
పారే కొండా కోనలు
చిటపట కురిసే చినుకులు
మిలమిల మెరిసే మెరుపులు
పిల్లల పడవల నడకలు
మనసు నిండుగా వేడుకలు
బెకబెక అరిచే కప్పలు
కిలకిలలాడే చేపలు
వానలు వానలు వానలు
పారే కొండా కోనలు

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేం ఉన్నాయి?

ఇ) ఎవరెవరు ఏమేం పనులు చేస్తున్నారు?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

వానలు   నడక   పడవ   చిటపట

ఆ) కింది బొమ్మ చూడండి. పదం చదవండి. పాఠంలో దీర్ఘం (ా) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

వా	న

వాన

www.apteachers.in

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.



క	కా	ట	టా	ధ	ధా	ర	రా
ఖ	ఖా	ఠ	ఠా	న	నా	ల	లా
గ	గా	డ	డా	ప	పా	వ	వా
ఘ	ఘా	ఢ	ఢా	ఫ	ఫా	శ	శా
చ	చా	ణ	ణా	బ	బా	ష	షా
ఛ	ఛా	త	తా	భ	భా	స	సా
జ	జా	థ	థా	మ	మా	హ	హా
ఝ	ఝా	ద	దా	య	యా	ళ	ళా

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

కాకర

తామర

జామ


వంకాయ

ఉ) కింది పదాలు చదవండి.

కాయ	మామ	కారం	కాగడా	సాగరం
ఛాయ	రామ	వారం	పావడా	వానరం
తాళం	మందారం	ఊరగాయ	చందమామ	వానాకాలం
గంగాళం	బంగారం	ఆవకాయ	తాతమాట	ఎండాకాలం

ఊ) కింది వాక్యాలు చదవండి.

పాట పాట ఏ పాట
పాట పాట వానపాట

మాట మాట ఏ మాట
మాట మాట తాతమాట

కారం కారం ఏ కారం
కారం కారం ఉపకారం

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు దీర్ఘం (ా) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
దీర్ఘం	కా										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
దీర్ఘం	బా										

ఆ) దీర్ఘం (ా) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

తామర ________ ________ ________

________ ________ ________ ________

సృజనాత్మకత

ఇ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



www.apteachers.in

చిలకల్లారా చిలకల్లారా!

ఒ , ఓ

V7D9F9

చింత చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
వద్దూ వద్దంది

కొబ్బరి చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
వద్దూ వద్దంది

జామ చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
రండీ రండంది

మామిడి చెట్టు చిలకల తోటి
ఏమని పలికింది?
చిలకల్లారా చిలకల్లారా
రండీ రండంది

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయి? చిలకలు ఏం చేస్తున్నాయో చెప్పండి?

ఇ) మీకు తెలిసిన చెట్ల పేర్లు చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '○' చుట్టండి.

పలికింది రండంది మామిడి చిలక జామ

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో గుడి, గుడి దీర్ఘం (ి , ీ) ఉన్న అక్షరాలకు '○' చుట్టండి.

చి	ల	క

చిలక

చీ	మ

చీమ

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.



కి	కీ
ఖి	ఖీ
గి	గీ
ఘి	ఘీ
చి	చీ
ఛి	ఛీ
జి	జీ
ఝి	ఝీ

టి	టీ
ఠి	ఠీ
డి	డీ
ఢి	ఢీ
ణి	ణీ
తి	తీ
థి	థీ
ది	దీ

ధి	ధీ
ని	నీ
పి	పీ
ఫి	ఫీ
బి	బీ
భి	భీ
మి	మీ
యి	యీ

రి	రీ
లి	లీ
వి	వీ
శి	శీ
షి	షీ
సి	సీ
హి	హీ
ళి	ళీ

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.


కిటికి

కాకి

మీసం


బీరకాయ

ఉ) కింది పదాలు చదవండి.

గిరి	నది	కంకి	గీత	సీసా	తీరం
హరి	గది	బండి	సీత	పీపా	గీతం

గిలక	కిరాయి	వినికిడి	బావిగిలక	సీతాఫలం	బీరగింజ
చిలక	సిపాయి	పిడికిలి	తాత పిలక	శీతాకాలం	నీలంచీర

ఊ) కింది వాక్యాలు చదవండి.

ఈగ మిఠాయి చూసింది

చీమను పిలిచింది

ఈగ, చీమ కలిసి మిఠాయి తిన్నాయి



www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుడి, గుడి దీర్ఘం (ి , ీ) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
ి	కి										
ీ	కీ										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
ి	బి										
ీ	బీ										

ఆ) ి , ీ తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

కాకి ________ ________ ________ ________

________ ________ ________ ________

చీమ ________ ________ ________ ________

________ ________ ________ ________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



www.apteachers.in

C6T6Z4

2 పూచిన పూలు

ు , ూ, ృ

పూచిన పూలూ ఏమన్నాయి?
విచ్చిన పూలూ ఏమన్నాయి?
పిల్లల్లారా రమ్మన్నాయి!
చిన్ని కృష్ణునికి ఇమ్మన్నాయి!!

రోజా పూలూ ఏమన్నాయి?
జాజీ పూలూ ఏమన్నాయి?
ధృతికీ కృతికీ ఇమ్మన్నాయి!
పూలదండలు గుచ్చమన్నాయి!!

బంతిపూలూ ఏమన్నాయి?
చామంతి పూలూ ఏమన్నాయి?
బంతులాటా ఆడమన్నాయి!
గంతులు వేస్తూ పాడమన్నాయి!!

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయి?

ఇ) మీకు తెలిసిన పూల పేర్లు చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి ' ◯ ' చుట్టండి.

దండలు గంతులు చామంతి ధృతి కృతి పూలు

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో కొమ్ము (ు), కొమ్ము దీర్ఘం (ూ), ఋత్వం (ృ) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

గు	డి

గుడి

పూ	లు

పూలు

గృ	హం

గృహం

www.apteachers.in

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.



ు	ూ	ృ
కు	కూ	కృ
ఖు	ఖూ	ఖృ
గు	గూ	గృ
ఘు	ఘూ	ఘృ
చు	చూ	చృ
ఛు	ఛూ	ఛృ
జు	జూ	జృ
టు	టూ	టృ
డు	డూ	డృ

ు	ూ	ృ
ఢు	ఢూ	ఢృ
ణు	ణూ	ణృ
తు	తూ	తృ
థు	థూ	థృ
దు	దూ	దృ
ధు	ధూ	ధృ
ను	నూ	నృ
పు	పూ	పృ
ఫు	ఫూ	ఫృ
బు	బూ	బృ
భు	భూ	భృ

ు	ూ	ృ
ము	మూ	మృ
యు	యూ	యృ
రు	రూ	రృ
లు	లూ	లృ
వు	వూ	వృ
శు	శూ	శృ
షు	షూ	షృ
సు	సూ	సృ
హు	హూ	హృ
ళు	ళూ	ళృ

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.


బుడగ

తూనీగ

సూది

వృక్షం

ఉ) కింది పదాలు చదవండి.

కుడి	సుఖం	సూది	కూర	కృతం	కృతి
గుడి	ముఖం	దూది	బూర	బృందం	ధృతి
కూడిక	తులం	పూలు	తలుపు	శృతి	ఆకృతి
పూడిక	తూకం	పూజ	నలుపు	మృగం	జాగృతి

ఊ) కింది వాక్యాలు చదవండి.

మామిడి చిగురు వేసింది.

మామిడి పూత పూసింది.

మామిడికాయ కాసింది.

మామిడి పండు పండింది.

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు కొమ్ము (ు), కొమ్ము దీర్ఘం (ూ), ఋత్వం (ృ) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
కొమ్ము	కు										
కొమ్ము దీర్ఘం	కూ										
ఋత్వం	కృ										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
కొమ్ము	బు										
కొమ్ము దీర్ఘం	బూ										
ఋత్వం	బృ										

అ) ‘ ు , ూ, ృ ’ తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

గుడి ______ ______ ______ ______ ______

కూతురు ______ ______ ______ ______ ______

కృషి ______ ______ ______ ______ ______

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



www.apteachers.in

పరుగు పందెం ఒ, ఓ

F2B1H1

కుందేలు తాబేలు
పందెమేసుకున్నాయి
చెరువు నుండి కొండదాక
పరుగెత్తే పందెము!

కుందేలు చెంగు చెంగున
ముందు ముందుకు పోయింది
దారిలోన చల్లనైన
చెట్టు నీడన చేరింది!

కళ్ళుమూసి పడుకుంది
గాఢ నిద్ర పోయింది
నిముసమైన తాబేలు
నిలవకుండా నడిచింది!

కాసేపటికి కుందేలు
మేలుకొని చూసింది
ఇంకేముంది ఇంకేముంది
తాబేలే గెలిచింది!

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) పాఠం కథను సొంతమాటల్లో చెప్పండి.

ఆ) పాఠం చిత్రంలో కుందేలు, తాబేలు ఏమి చేస్తున్నాయి?

ఇ) కుందేలు, తాబేలు ఏం మాట్లాడుకుంటున్నాయి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

కుందేలు   తాబేలు   చెరువు   పందెం   చెంగున   చేరింది

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఎత్వం (ె) , ఏత్వం (ే) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

చె	రు	వు

చెరువు



తా	బే	లు

తాబేలు

www.apteachers.in

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.



కె	కే
ఖె	ఖే
గె	గే
ఘె	ఘే
చె	చే
ఛె	ఛే
జె	జే
ఝె	ఝే

టె	టే
ఠె	ఠే
డె	డే
ఢె	ఢే
ణె	ణే
తె	తే
థె	థే
దె	దే

ధె	ధే
నె	నే
పె	పే
ఫె	ఫే
బె	బే
భె	భే
మె	మే
యె	యే

రె	రే
లె	లే
వె	వే
శె	శే
షె	షే
సె	సే
హె	హే
ళె	ళే

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

జెండా


నెమలి


గేదె


తేలు

ఉ) కింది పదాలు చదవండి.

గెల	సెగ	మెడ	రేఖ	కేక	చేప	మేడ
నెల	తెగ	గెడ	లేఖ	మేక	వేప	పేడ

గెలుపు	తెలుగు	వెదురు	లేత	నేరేడు	తేనీరు	దేశం
తెలుపు	వెలుగు	బెదురు	మేత	మారేడు	తేయాకు	వేషం

ఊ) కథను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

కుందేలు, తాబేలు పరుగు పందెం కాశాయి. కుందేలు పరుగు తీసింది. తాబేలు నడవ సాగింది. కుందేలు కునుకు తీసింది. తాబేలు ఆగకుండా నడిచింది. తాబేలు పందెం గెలిచింది.

1. కుందేలు, తాబేలు ఏ పందెం కాశాయి? ....
2. కునుకు తీసింది ఎవరు? ....
3. పందెం గెలిచింది ఎవరు? ....

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు ఎత్వం (ె), ఏత్వం (ే) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
ఎత్వం	కె										
ఏత్వం	కే										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
ఎత్వం	బె										
ఏత్వం	బే										

ఆ) ఎత్వం (ె), ఏత్వం (ే) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

నెల ________ ________ ________ ________ ________

________ ________ ________ ________

తేలు ________ ________ ________ ________ ________

________ ________ ________ ________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



3 కొంటె కోతి

ొ, ో

www.apteachers.in

F4E3V7

కోతిబావ నీకు కాస్త కోపమెక్కువ
కొంటెపనులు అంటే నీకు కోరికెక్కువ
పిందెలన్ని తుంచిపెట్ట ప్రీతి ఎక్కువ
కొబ్బరంటె చాలు నీకు ఇష్టమెక్కువ
రొట్టెముక్క చూస్తెనేమొ లొట్టలెక్కువ
దుకాణాలు చూస్తె నీకు దూకుడెక్కువ
గుణములన్ని ఎంచి చూడ కుదురు తక్కువ
గుడి గోపురమెక్కితే గంతు లెక్కువ



www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) పాఠం చిత్రంలో కోతులు ఎక్కడెక్కడ ఉన్నాయి?

ఇ) కోతికి ఇష్టమైనవి ఏవి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.



చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

కోతి బావ   కొంటె పనులు   దుకాణాలు   కుదురు   గుణము   గుడి

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఒత్వం (ొ) , ఓత్వం (ో) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

గొ	డు	గు

గొడుగు



కో	తి

కోతి

www.apteachers.in

ఇ) కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.



కొ	కో	టొ	టో	ధొ	ధో	రొ	రో
ఖొ	ఖో	ఠొ	ఠో	నొ	నో	లొ	లో
గొ	గో	డొ	డో	పొ	పో	వొ	వో
ఘొ	ఘో	ఢొ	ఢో	ఫొ	ఫో	శొ	శో
చొ	చో	ణొ	ణో	బొ	బో	షొ	షో
ఛొ	ఛో	తొ	తో	భొ	భో	సొ	సో
జొ	జో	థొ	థో	మొ	మో	హొ	హో
ఝొ	ఝో	దొ	దో	యొ	యో	ళొ	ళో

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.


బొంగరం

కొడవలి

టోపి

దోమ

ఉ) కింది పదాలు చదవండి

కొండ	పొగ	గొడుగు	కోడి	లోటు	కోట	సమోస
తొండ	పొద	తొడుగు	జోడి	పోటు	తోట	సపోట

వరిపొలం	పొడుపు కథ	కోట గోడ	దోస కాయ	దోమ తెర	కోతి తోక
సొరకాయ	కొండ చిలువ	కోడి పుంజు	పూల తోట	జోల పాట	కోడి కూత

ఊ) కింది వాక్యాలు చదవండి

తోటలోన తొండ ఉంది
కొండమీద కోతి ఉంది
చెరువులోన కొంగ ఉంది
మడుగులోన మొసలి ఉంది



కొంగ, కోడి కలిసాయి
కోతీ మేకను పిలిచాయి
ఊరి చివరకు చేరాయి
బొంగరాలాట ఆడాయి

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు ఒత్వం (ొ) , ఓత్వం (ో) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
ఒత్వం	కొ										
ఓత్వం	కో										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
ఒత్వం	బొ										
ఓత్వం	బో										

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

కో	తి	గొ	డు	గు
తో	డే	లు	కో	డి
సొ	గ	సు	ట	సె

కోతి ______ ______

______ ______

______ ______

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



J5T4T1

www.apteachers.in

ఏ ఊరెళదాం?

బండెక్కి మనము
ఏ ఊరెళదాం?
బండెక్కి మనము
బద్వేలు వెళదాం
సైకిలెక్కి మనము
ఏ ఊరెళదాం?
సైకిలెక్కి మనము
శ్రీశైలం వెళదాం
నౌకెక్కి మనము
ఏ ఊరెళదాం?
నౌకెక్కి మనము
విశాఖ వెళదాం
రైలెక్కి మనము
ఏ ఊరెళదాం?
రైలెక్కి మనము
రేణిగుంట వెళదాం
విమానమెక్కి మనము
ఏ ఊరెళదాం?
విమానమెక్కి మనము
వెయ్యూర్లెళదాం

ై , ా



www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయంతో పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేం ఉన్నాయో చెప్పండి?

ఇ) మీరు ఏ ఏ వాహనాలు ఎక్కారు? ఏ ఏ ఊర్లకు వెళ్ళారు?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ఐత్వం (ై), ఔత్వం (ౌ) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.

రై	లు

రైలు



నౌ	క

నౌక

www.apteachers.in

ఆ) **కింది అక్షరాలను తేడా గుర్తిస్తూ చదవండి. గుణింతాల పటంలో గుర్తించండి.**



కై	కౌ	టై	టౌ	ధై	ధౌ	రై	రౌ
ఖై	ఖౌ	ఠై	ఠౌ	నై	నౌ	లై	లౌ
గై	గౌ	డై	డౌ	పై	పౌ	వై	వౌ
ఘై	ఘౌ	ఢై	ఢౌ	ఫై	ఫౌ	శై	శౌ
చై	చౌ	ణై	ణౌ	బై	బౌ	షై	షౌ
ఛై	ఛౌ	తై	తౌ	భై	భౌ	సై	సౌ
జై	జౌ	థై	థౌ	మై	మౌ	హై	హౌ
ఝై	ఝౌ	దై	దౌ	యై	యౌ	ళై	ళౌ

ఇ) **కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.**


రైలు


మైకు

గౌను

సైకిలు

ఈ) **కింది పదాలు చదవండి.**

పైరు	రైలు	పైకం	గౌరి	చౌక	దౌడు	గౌరవం	నౌకరు
టైరు	మైలు	మైకం	గౌను	నౌక	తౌడు	పౌరుషం	పౌడరు

మైదానం	కౌరవులు	నైలు నది	మౌన పఠనం	నౌకాయానం	కైకలూరు
మైసూరు	కౌతవరం	దైవబలం	గౌళీరాగం	చౌకబేరం	మైదుకూరు

ఉ) **కింది పేరా చదవండి. ఖాళీలను పూరించండి.**

అనగనగా ఒక రైతు. ఆ రైతుకు ఐదు ఎకరాల పొలం ఉంది. పొలంలో ఆ రైతు బాగా పనిచేసేవాడు. పంటలు బాగా పండించేవాడు. గౌరవంగా బతికేవాడు.

1. పొలంలో .... బాగా పనిచేసేవాడు.
2. .... బాగా పండించేవాడు
3. రైతు .... గా బతికేవాడు.

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు ఐత్వం (ై), ఔత్వం (ౌ) చేర్చి రాయండి.

అకారం	క	గ	చ	జ	ట	డ	ణ	త	ద	న	ప
ఐత్వం	కై										
ఔత్వం	కౌ										

అకారం	బ	మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ
ఐత్వం	బై										
ఔత్వం	బౌ										

ఆ) ఐత్వం (ై), ఔత్వం (ౌ) తో వచ్చే అక్షరాలతో పదాలు రాయండి.

కైక ________ ________ ________ ________

గౌను ________ ________ ________ ________

________ ________ ________ ________

________ ________ ________ ________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



www.apteachers.in

4 అప్పడాలు - బజ్జీలు

ఎ , జ

U3T1F6



చింతకాయ దప్పళం
పప్పు వేసి కలపటం
అప్పడాలు వేపడం
కరకరమని నమలటం
బజ్జీలను తేవడం
బొజ్జ నిండ మెక్కటం
కడుపు నొప్పి రావడం
మంచ మెక్కి దొర్లటం
దుకాణాని కెళ్ళడం
శొంఠికొమ్ము తేవటం
నమిలి నీళ్ళు మింగడం
కడుపునొప్పి పోవటం
బుద్ధితెచ్చు కోవడం

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రం చూడండి. ఏమి జరిగిందో చెప్పండి?

ఇ) నీకు మందులు అవసరమైతే ఎక్కడికి వెళ్తావు?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

అప్పడాలు   బొజ్జ   కడుపునొప్పి   బజ్జీ   దప్పళం

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో ప ఒత్తు (్ప) , జ ఒత్తు (్జ) అక్షరాలకు '◯' చుట్టండి.

అ	ప్ప	డా	లు

అప్పడాలు

బ	జ్జీ	లు

బజ్జీలు

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

బొప్పాయి

గజ్జెలు


కప్ప


కజ్జికాయలు

ఈ) కింది పదాలు చదవండి.

సజ్జ	గుజ్జ	బుజ్జి	అప్పు	ఉప్పు	తప్పు	కప్ప
బొజ్జ	నుజ్జ	గజ్జి	ముప్పు	కప్పు	ఒప్పు	కుప్ప

సజ్జలు	బుజ్జాయి	ఉప్పెన	అప్పులు	రెప్పలు	సజ్జకంకి
గజ్జెలు	మజ్జిగ	చప్పన	చెప్పులు	మొప్పలు	బుజ్జిపాప

అప్పడం	పంటినొప్పి	కందిపప్పు	చెప్పుల జత	కజ్జికాయలు
దప్పళం	కడుపునొప్పి	రాతిఉప్పు	బొప్పాయి పండు	పూలసజ్జ

ఉ) కింది గేయం చదవండి.

బజ్జీలండీ బజ్జీలు – వేడి వేడి బజ్జీలు
కారం కారం బజ్జీలు – మిరపకాయ బజ్జీలు
నోరూరించే బజ్జీలు – బంగాళదుంప బజ్జీలు
ఘుమ ఘుమ లాడే బజ్జీలు – అరటికాయ బజ్జీలు
అతిగా తింటే ముప్పండి – అందరికీ ఇది చెప్పండి.

పై గేయం ఆధారంగా కింది వాక్యాలు జతపరచండి.

1. నోరూరించే బజ్జీలు	అరటికాయ బజ్జీలు
2. కారం కారం బజ్జీలు	బంగాళదుంప బజ్జీలు
3. ఘుమ ఘుమ లాడే బజ్జీలు	మిరపకాయ బజ్జీలు

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
ప్ప	ప్పా											
జ్జ	జ్జా											

అప్పడం	సజ్జ
....	....
....	....
....	....

అ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

ప్ప	క	మ	చె
కు	బు	జ్జి	ప్పు
లు	జ్జె	గ	ప

పప్పు ____________ ____________

____________ ____________

____________ ____________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



www.apteachers.in

X2Y8L5

సబ్బు బిళ్ళ

ఒ , ళ



కాకి ఎత్తుకెళ్ళె మా సబ్బుబిళ్ళ!
కాకి ఏమిజేయు నా సబ్బుబిళ్ళ!
కాకి కున్నదేమొ ఓ చంటిపిల్ల
ఒళ్ళు రుద్దనేమో ఆ సబ్బుబిళ్ళ
సబ్బు రుద్దగానే ఆ కాకిపిల్ల
మిలమిలా మెరిసింది ఎందువల్ల?
రుద్దుకొనుట ఎందుకో సబ్బుబిళ్ళ?
మురికి పోవడానికీ సబ్బుబిళ్ళ
కాకికీ ముద్దుకదా కాకిపిల్ల
అందుకే రుద్దె గదా సబ్బు బిళ్ళ!!

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రం చూడండి. ఏం జరిగిందో చెప్పండి?

ఇ) మీ అమ్మ నిన్ను ఎప్పుడెప్పుడు ముద్దు చేస్తుందో చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.



చదవండి

అ) పాఠంలో సబ్బుబిళ్ళ పదానికి '○' చుట్టండి.

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో బ ఒత్తు (్బ), ళ (్ళ) ఒత్తు అక్షరాలకు '○' చుట్టండి.

ఒళ్ళు రుద్దనేమో ఆ సబ్బు బిళ్ళ
సబ్బు రుద్దగానే ఆ కాకి పిల్ల
కాకికీ ముద్దు కదా కాకి పిల్ల

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.



| స | బ్బు | బి | ళ్ళ |

సబ్బుబిళ్ళ

| ప | ళ్ళె | ం |

పళ్ళెం

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

డబ్బా

కొబ్బరికాయ



కళ్ళు

గొళ్ళెం

ఉ) కింది పదాలు చదవండి.

దెబ్బ	జబ్బ	మబ్బు	కళ్ళు	కాళ్ళు	వాళ్ళు
దిబ్బ	జుబ్బ	జబ్బు	ముళ్ళు	రాళ్ళు	వీళ్ళు
డబ్బు	దుబ్బు	అబ్బాయి	కళ్ళెం	జోళ్ళు	పెళ్ళి
సబ్బు	రుబ్బు	డబ్బాలు	పళ్ళెం	నీళ్ళు	కిళ్ళీ
సిబ్బి రేకు	రుబ్బు రోలు	వెండి పళ్ళెం	గుళ్ళోపెళ్ళి	కళ్ళజోడు	కొబ్బరి నీళ్ళు
గొబ్బి పాట	డబ్బు సంచి	తలుపుగొళ్ళెం	బళ్ళో చదువు	కాలి జోళ్ళు	గులాబి ముళ్ళు

ఊ) కింది వాక్యాలు చదవండి. సరైన వాటితో జత పరచండి.

సుబ్బులు, అబ్బులు సంతకు వెళ్ళారు. సంతలో సుబ్బులు సబ్బుబిళ్ళ కొన్నది. అబ్బులు కళ్ళజోడు కొన్నాడు.

1. సుబ్బులు, అబ్బులు	కళ్ళజోడు కొన్నాడు.
2. సుబ్బులు	సంతకు వెళ్ళారు.
3. అబ్బులు	సబ్బుబిళ్ళ కొన్నది.

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
బ్బ	బ్బా											
ళ్ళ	ళ్ళా											

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

క	ప్ప	వి	సు	న
కి	ళ్ళీ	మ	బ్బు	లు
రం	బొ	జ్జ	పే	గు
గ	బ్బి	లం	ను	జ్జు
ఉం	లి	కొ	బ్బ	రి

కిళ్ళీ ________ ________

________ ________

________ ________

________ ________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.

www.apteachers.in

5 చిచ్చుబుడ్డి

్చ, ్డ



ఊరూరా దీపావళి
వీథి వీథి దీపావళి
ఇంటింటా ఎటు చూసిన
దీపావళి దీపావళి

గోడలపై అరుగులపై
బారులుగా దీపావళి
గుమ్మాలకు వేలాడే
గుమ్మటాల దీపావళి

రండి రండి పిల్లల్లార
ఆకాశపు తారకలను
అందుకునే చిచ్చుబుడ్డి
అదుగదుగో చూశారా?

రండి రండి పిల్లల్లార
చిచ్చుబుడ్డి వెలిగిద్దాం
చీకట్లను తరిమేద్దాం
చిరునవ్వులు చిందిద్దాం

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రం చూడండి. ఏమి జరుగుతున్నదో చెప్పండి.

ఇ) దీపావళి పండుగను ఎలా జరుపుకుంటారో చెప్పండి.

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.



చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

దీపావళి   చిచ్చుబుడ్డి   వీధి   దారులు   ఆకాశపు

ఆ) కింది బొమ్మలను చూడండి. పదాలు చదవండి. పాఠంలో చ వత్తు (్చ), డ (్డ) ఒత్తు అక్షరాలకు '◯' చుట్టండి.

చి	చ్చు	బు	డ్డి

చిచ్చు బుడ్డి



గ	డ్డి	మో	పు

గడ్డిమోపు

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

			
పిచ్చుక	నిచ్చెన	గొడ్డలి	ఒడ్డాణం

ఈ) కింది పదాలు చదవండి.

పచ్చ	అచ్చు	గచ్చు	బిడ్డ	ఒడ్డు	బడ్డీ
మచ్చ	ఉచ్చు	గిచ్చు	గుడ్డ	తెడ్డు	కడ్డీ
పచ్చిక	వెచ్చన	ఉచ్చులు	లడ్డు	అడ్డం	జిడ్డు
మచ్చిక	నిచ్చెన	కుచ్చులు	గుడ్డు	గడ్డం	దుడ్డు
పుచ్చకాయ	జడ కుచ్చులు	నచ్చడం	ఒడ్డాణం	కోడి గుడ్డు	వరి గడ్డి
గచ్చకాయ	రచ్చ బండ	మెచ్చడం	విడ్డూరం	బందరు లడ్డు	గడ్డి మోపు

ఉ) కింది పదాలు చదవండి. ఖాళీలలో సరైన పదాలు రాయండి.

(ఒడ్డు నిచ్చెన ఒడ్డాణం పచ్చగడ్డి పచ్చ లడ్డు)

ఉదా :- నిచ్చెన పై పిచ్చుక వాలింది.

1) నడుముకు .... అందం.

2) బావ ఆవుకు .... వేశాడు.

3) తాత .... గాజులు తెచ్చాడు.

4) పడవ .... కు చేరింది.

5) .... ఒక తీపి వంటకం.



www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలను చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
చ్ఛ	చ్ఛా												
డ్డ	డ్డా												

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

చ్ఛ	ప	డ్డీ	ర
మ	చ్ఛి	క	చ్ఛ
గు	క	బ	బం
డ్డు	ల	డ్డీ	డ

మచ్ఛ ____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.

www.apteachers.in

అరటిచెట్టు

ఁ ’ ట

చిట్టి పొట్టి అరటిచెట్టు
పెద్దదాయెను
పచ్చ పచ్చటాకులతో
ముచ్చటాయెను
మొగ్గతొడిగి పువ్వుపూసి
గెలను వేసెను
పచ్చి పచ్చి గెల మొత్తం
పండబారెను
పండు అరటిపళ్ళు కనుల
పండువాయెను
అరటిపళ్ళ మీద నాకు
మనసు ఆయెను

అంతలోనె నా వద్దకు
అమ్మ వచ్చెను
అరమగ్గిన అరటిపళ్ళు
తుంచి ఇచ్చెను

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) మీరు అరటిచెట్టును చూశారా? అరటి ఆకులు ఏం చేస్తారు?

ఇ) మీకు తెలిసిన పండ్ల పేర్లు చెప్పండి.

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

అరటి చెట్టు　　మొగ్గ　　చిట్టి　　పొట్టి　　అరమగ్గిన

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో గ ఒత్తు (్గ), ట ఒత్తు (్ట) అక్షరాలకు '◯' చుట్టండి.

మొగ్గ తొడిగి పువ్వు పూసి
చిట్టి పొట్టి అరటిచెట్టు
అరమగ్గిన అరటిపళ్ళు

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.



చె	ట్టు

చెట్టు



మొ	గ్గ

మొగ్గ

ఈ) బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.



అరటి చెట్టు



పుట్ట



ముగ్గు



పూలబుట్ట

ఉ) కింది పదాలు చదవండి.

అగ్గి	దగ్గు	బుగ్గ	తట్ట	పుట్ట	కట్టు
బుగ్గి	రగ్గు	మొగ్గ	బుట్ట	గుట్ట	బొట్టు

తగ్గడం	పాప బుగ్గ	చిట్టి చేతులు	చెట్టూ పుట్ట	పాము పుట్ట
నెగ్గడం	జాజి మొగ్గ	పుట్టగొడుగు	కట్టూ బొట్టు	తాటి బుట్ట

ఊ) కింది పేరా చదవండి. ఖాళీలను పూర్తి చేయండి.

చిట్టి పెరటిలో అరటిచెట్టు ఉంది. చిట్టి దానికి రోజూ నీళ్ళు పోసింది. అది బాగా పెరిగింది. అరటి చెట్టు మొగ్గ తొడిగింది. కొంత కాలానికి గెల వేసింది. బాబాయి గెల కోసి దాచాడు. అరటిగెల పండింది. చిట్టి అరటిపళ్ళు అందరికీ పంచింది.

1. చిట్టి పెరటిలో.......................... ఉంది.
2. దానికి రోజూ .... పోసింది
3. అరటిచెట్టు .... తొడిగింది.
4. కొంత కాలానికి .... వేసింది.

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
గ	గా												
ట	టా												

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి. వాటితో ఖాళీలను పూరించండి.

ల	డ్డ	పి	చ్చు	క	ప్పు
ప	రె	ట్ట	ము	గ్గ	బొ
ళ్ళం	గొ	మ	బ్బు	స	జ్జ

ముగ్గు ________ ________

________ ________

________ ________

________ ________

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.

www.apteachers.in

6 అద్దాల బస్సు

ద , ఎ

Y7B4R6

అద్దాల బస్సు వచ్చింది పాం ... పాం ... అంటూ ఆగింది
మేమందరము ఎక్కాము – చక్కని యాత్ర చేశాము

శ్రీకాకుళం వెళ్ళాము – పొందూరు ఖద్దరు కొన్నాము
బొబ్బిలి కోటకు వెళ్ళాము – బొబ్బిలి వీణ చూశాము
విశాఖపట్నం వెళ్ళాము – బీచ్‌లో ఆటలు ఆడాము
కాకినాడ వెళ్ళాము – తాజా కాజా తిన్నాము

నేలపట్టు వెళ్ళాము – వింత పక్షులు చూశాము
లేపాక్షి వెళ్ళాము – ఆలయ వింతలు చూశాము
కొండపల్లి వెళ్ళాము – కొయ్య బొమ్మలు కొన్నాము
రాష్ట్రమంతా తిరిగాము – హాయిగ ఇంటికి చేరాము

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయం అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం బొమ్మను చూడండి. ఏమేం ఉన్నాయో చెప్పండి.

ఇ) మీరు ఏయే వాహనాల్లో ప్రయాణం చేశారు? ఏయే ఊర్లు వెళ్ళారు?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

అద్దాల బస్సు   ఖద్దరు   కొల్లేటి సరస్సు   బొబ్బిలి వీణ

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో ద ఒత్తు (్ద), స ఒత్తు (్స) అక్షరాలకు '◯' చుట్టండి.



బొబ్బిలి కోటకు వెళ్ళాము
పొందూరు ఖద్దరు కొన్నాము
కొల్లేటి సరస్సుకు వెళ్ళాము
హాయిగ ఇంటికి చేరాము

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.

అ	ద్ద ం

అద్దం

బ	స్సు

బస్సు

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.



ఎద్దు



మద్దెల

సరస్సు



ధనుస్సు

ఉ) కింది పదాలు చదవండి

సుద్ద	గద్దె	ఎద్దు	లెస్స	కస్సు	మనస్సు
ముద్ద	మిద్దె	మొద్దు	లస్సీ	బుస్సు	వయస్సు

అద్దకం	గంగిరెద్దు	ఎద్దులబండి	శివ ధనుస్సు	గోరు ముద్దలు
అద్దడం	చింత మొద్దు	మద్దెల మోత	ముని తపస్సు	చెవి దుద్దులు

ఊ) కింది పదాలు చదవండి. ఖాళీలలో సరైన పదాలు రాయండి.

(ధనుస్సు అద్దం గోరుముద్ద గద్ద తపస్సు)

ఉదా : ధనుస్సు అంటే విల్లు.

1. మునులు చేసేది ....
2. ముఖం చూసుకునేది ....
3. గాలిలో ఎగిరేది ....
4. అమ్మ పెట్టే ముద్ద ....

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. మీరు నేర్చుకున్న ఒత్తు పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
ద్ద	ద్దా												
స్స	స్సా												

అద్దం ....

బస్సు ....

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

ఎ	సె	సు	ధ
ద్దు	గ	ద్ద	ను
ల	స్సీ	బ	స్సు

ఎద్దు ______ ______

______ ______

______ ______

సృజనాత్మకత

అ) బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



కొయ్య గుర్రం

ృ , ్ర

చల్ చల్ గుర్రం చలాకి గుర్రం
కొయ్యతో చేసిన గజ్జెల గుర్రం
మువ్వలు మెడలో ముద్దుగ కట్టి
రంగుల హంగులు సింగారించి
వీపుకు జీను సొపుగ వేసి
వదిలేస్తే సరి పరుగిడు గుర్రం
డెక్కల చప్పుడు టక్ టక్ మంటూ
గజ్జెల మోతలు ఘల్ ఘల్ మంటూ
విచ్చల విడిగా విహరిస్తుంటే
ముచ్చట వేయును ముద్దుల గుర్రం



www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో గుఱ్ఱాన్ని ఎలా అలంకరించారు?

ఇ) గుఱ్ఱం పరుగెత్తేటప్పుడు ఎలాంటి చప్పుడు వస్తుంది?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

కొయ్య గజ్జెల గుఱ్ఱం ముద్దుల గుఱ్ఱం చలాకి గుఱ్ఱం

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో య ఒత్తు (్య), ర ఒత్తు (్ర) అక్షరాలకు '◯' చుట్టండి.

చల్ చల్ గుఱ్ఱం చలాకి గుఱ్ఱం

కొయ్యతో చేసిన గజ్జెల గుఱ్ఱం



www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.



గు	్ర	ం

గుర్రం

పొ	య్యి

పొయ్యి

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.


మర్రిచెట్టు

గొర్రె


చెయ్యి


రొయ్య

ఉ) కింది పదాలు చదవండి.

అయ్య	రొయ్య	గొయ్యి	కర్ర	మర్రి	పుర్రె
కొయ్య	పెయ్య	చెయ్యి	తొర్ర	జెర్రి	బర్రె

నెయ్యి	వియ్యం	తియ్యడం	గొర్రె	జుర్రు	కొర్రలు
నుయ్యి	కయ్యం	చెయ్యడం	గొర్రు	తుర్రు	కర్రలు

గొర్రె తోక	మర్రి తొర్ర	కొయ్య గుర్రం	సగ్గుబియ్యం	రొయ్య మీసం	ఆవు నెయ్యి
బుర్ర మీసం	బుర్రు పిట్ట	బర్రె పాలు	పొట్టు పొయ్యి	పెయ్య దూడ	కొయ్య అరక

ఊ) కింది పేరా చదవండి – ప్రశ్నలకు జవాబులు రాయండి.

వనజ సంతలో కొయ్యగుర్రం బొమ్మను చూసింది. మామయ్యని కొయ్య గుర్రం బొమ్మ కావాలని అడిగింది. మామయ్య బొమ్మ కొనిచ్చాడు. వనజ సంతోష పడింది.

1) వనజ సంతలో ఏమి చూసింది? జ. ....

2) వనజకు బొమ్మను ఎవరు కొనిచ్చారు? జ. ....

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. మీరు నేర్చుకున్న ఒత్తు పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
య్య	య్యా												
్ర	్రా												

పొయ్యి

....

గుర్రం

....

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

యా	బొ	జ్జ	క	్ర
స	గ్గు	బి	య్యం	బ
య్యా	నూ	నె	పు	్రె
ట	పొ	య్యి	ట్ట	గొ

సగ్గుబియ్యం ____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

సృజనాత్మకత

అ) పిల్లలూ, కింది వాక్యాలను చదవండి. అభినయం చేయండి.

1. గుర్రమెక్కి వెళ్ళడం
2. మద్దెల వాయించడం
3. అవ్వలాగ కర్రపట్టుకుని నడవడం

www.apteachers.in

L3H6D3

7 మొక్కజొన్న

ఒ, ఎ

మొక్క జొన్న కంకి మీద
చిన్న పిచ్చుక వాలింది
చుక్కల గౌను వేసుకున్న
పాప దాన్ని తోలింది
పక్కనున్న కంకి పైకి
పిచ్చుకమ్మ వాలింది
గింజ గింజ పొడుచుకుంటు
పొట్ట నిండ మెక్కింది
పాప దాని తెలివి చూసి
ఫక్కుమని నవ్వింది



www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఎవరెవరు ఉన్నారు? ఏమేం చేస్తున్నారు?

ఇ) పక్షులు ఏమేం తింటాయో చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '○' చుట్టండి.

మొక్కజొన్న మెక్కింది చుక్కల గౌను పిచ్చుకమ్మ ఫక్కుమని పక్కనున్న

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో క ఒత్తు (్క) , న ఒత్తు (్న) అక్షరాలకు '○' చుట్టండి.

చిన్న పిచ్చుక వాలింది
పొట్టనిండ మెక్కింది
పాప దాన్ని తోలింది

www.apteachers.in

ఇ) కింది బొమ్మ చూడండి. పదం చదవండి.

మొ	క్క	జొ	న్న

మొక్క జొన్న

చు	క్క	ల	గౌ	ను

చుక్కల గౌను

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.



ముక్కు



కుక్క

జొన్న కంకి



కన్ను

ఉ) కింది పదాలు చదవండి.

అక్క	కుక్క	చెక్క	నాన్న	వెన్న	చిన్న	కన్ను
నక్క	చుక్క	లక్క	అన్న	జొన్న	దున్న	మిన్ను

చక్కెర	కొక్కెర	చెక్కిలి	అరటి తొక్క	వెన్నెల	పన్నీరు	అన్నవరం
ముక్కెర	కొక్కెము	మిక్కిలి	చెరకు ముక్క	గన్నేరు	చెన్నూరు	గన్నవరం

అక్క జున్ను చేసింది. నాన్న వెన్న తెచ్చాడు. చిన్నా వెన్నెలలో ఆడాడు.

ఊ) కింది పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

చిట్టెలుక సింహానికి చిక్కింది. సింహం దాన్ని చంపబోయింది. నన్ను చంపవద్దని చిట్టెలుక సింహానికి మొక్కింది. ఆపదలో సింహాన్ని కాపాడుతానని చిట్టెలుక మాట ఇచ్చింది.

1) సింహానికి చిక్కింది ఎవరు? జ: ....

2) చిట్టెలుక ఎవరికి మొక్కింది? జ: ....

3) చిట్టెలుక ఏమని మాట ఇచ్చింది? జ: ....

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
క్క	క్కా												
న్న	న్నా												

కుక్క ....

నాన్న ....

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలను రాయండి.

న	చె	ర	కు	లం
అ	క్క	వె	స	కూ
మ	దు	న్న	పో	తు
ల	క్క	ఆ	ట	రు

అక్క ______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

సృజనాత్మకత

అ) కింది బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



అమ్మమ్మగారిల్లు

్త , ్మ

ఊరికెళ్తానమ్మ ఊరికెళ్తాను
అమ్మమ్మగారీ ఊరికెళ్తాను
ఊరికెళ్తానమ్మ ఊరికెళ్తాను
కొత్త కారెక్కి కొత్తూరు వెళ్తాను
అమ్మమ్మ పెడుతుంది తీపి అప్పాలు

తాతయ్య కుట్టించు కొత్త లంగాలు
అత్తమ్మ ఆటాడ బొమ్మలిస్తుంది
మామయ్య చెబుతాడు మామంచి కథలు
అందుకే ఇష్టమ్ము అమ్మమ్మ ఊరు
అపుడపుడు వెళ్తాను అందుకే నేను

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఎవరెవరు ఉన్నారో చెప్పండి?

ఇ) మీ ఇంట్లో ఎవరెవరు ఉన్నారో చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '○' చుట్టండి.

అమ్మమ్మ　　అత్తమ్మ　　కొత్త లంగాలు　　కొత్తూరు　　కొత్త　　బొమ్మ

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో మ ఒత్తు (్మ), త ఒత్తు (్త) అక్షరాలకు '○' చుట్టండి.

అమ్మమ్మ పెడుతుంది తీపి అప్పాలు

అత్తమ్మ ఆటాడ బొమ్మలిస్తుంది

తాతయ్య కుట్టించు కొత్త లంగాలు



www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.



దా	ని	మ్మ

దానిమ్మ

న	త్త

నత్త

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చెప్పండి.



గుమ్మడి కాయ

9

తొమ్మిది

కత్తెర

సుత్తి

ఉ) కింది పదాలు చదవండి.

అమ్మ	బొమ్మ	నిమ్మ	అత్త	చెత్త	సుత్తి
బామ్మ	కొమ్మ	తుమ్మ	నత్త	కొత్త	కత్తి

దానిమ్మ	అమ్మమ్మ	గుమ్మం	అమ్మకం	తుమ్మెద	తమ్ముడు
నానమ్మ	జేజెమ్మ	అమ్మాయి	నమ్మకం	ఉమ్మెత్త	అత్తమ్మ

పుత్తడి బొమ్మ	అమ్మ మాట	కత్తి పీట	పత్తి చేను	తత్తరపాటు	నత్త నడక
ఇత్తడి బిందె	నిమ్మ తోట	ఉత్త మాట	అగరు బత్తి	తోలు తిత్తి	చిత్తడి నేల

ఊ) కింది వాక్యాలు చదవండి. ఖాళీలను పూరించండి.

1. అమ్మకు అమ్మ నాకు అమ్మమ్మ   నాన్నకు అమ్మ నాకు ....
2. నాన్నకు అమ్మ నాకు నాన్నమ్మ   అమ్మకు అమ్మ నాకు ....
3. అమ్మకు తమ్ముడు నాకు మామయ్య   నాన్నకు అక్క నాకు ....
4. నాన్నకు అక్క నాకు మేనత్త   అమ్మకు తమ్ముడు నాకు ....

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
మ్మ	మ్మా												
త్త	త్తా												

అమ్మ ....

అత్త ....

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

త్త	న	మే	క
కొ	మ్మ	అ	త్త
మ్మ	క	న్ను	ప
సొ	తు	మ్మె	ద

కొమ్మ ______ ______

______ ______

______ ______

______ ______

సృజనాత్మకత

అ) కింది బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.

www.apteachers.in

8 పాప నవ్వు

్ల, ్వ

పిల్లి ఒకటి వచ్చింది
ఉట్టిపైకి ఎగిరింది
కావలున్న ముసలవ్వ
కర్ర తీసి విసిరింది
పాలకుండ పగిలింది
పిల్లి పారిపోయింది
అందుకవ్వ ఏడ్చింది
బుల్లి పాప నవ్వింది



www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రం చూడండి. ఎవరెవరు ఉన్నారో చెప్పండి?

ఇ) పాలకుండ ఎందుకు పగిలింది?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.



చదవండి

అ) కింది పదాలు చదవండి. వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

పిల్లి   నవ్వడం   ఉట్టి   ముసలవ్వ   కర్ర   బుల్లిపాప

ఆ) కింది వాక్యాలు పాఠంలో గుర్తించి వాటి కింద గీత గీయండి. పాఠంలో ల ఒత్తు (్ల), వ ఒత్తు (్వ) అక్షరాలకు '◯' చుట్టండి.

కావలున్న ముసలవ్వ
బుల్లి పాప నవ్వింది
అందుకవ్వ ఏడ్చింది.
పిల్లి ఒకటి వచ్చింది

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.



పి	ల్లి

పిల్లి

అ	వ్వ

అవ్వ

ఈ) కింది బొమ్మలు చూడండి. పేర్లు చదవండి.

దువ్వెన

పువ్వు

ఉల్లి



బల్లి

ఉ) కింది పదాలు చదవండి

అవ్వ	గవ్వ	మువ్వ	నవ్వు	రవ్వ	పువ్వాడ
బువ్వ	గువ్వ	రువ్వు	పువ్వు	తవ్వు	దువ్వాడ

తల్లి	బల్లి	కల్ల	హల్లు	ముల్లు	పల్లె
చెల్లి	నల్లి	చల్ల	పొల్లు	రెల్లు	మల్లె

నల్ల పిల్లి	రెల్లు గడ్డి	తుమ్మ ముల్లు	చద్ది బువ్వ	ఇనుప చువ్వ	మువ్వల సవ్వడి
మల్లె పువ్వు	రవ్వ లడ్డు	సన్ని కల్లు	పాల బువ్వ	తారా జువ్వ	చల్లని దీవెన

ఊ) కింది పదాలు చదవండి. ఖాళీలలో సరైన పదాలు రాయండి.

(దువ్వెన ఉల్లిపాయ రెల్లుగడ్డి పువ్వు)

ఉదా : పాకకు కప్పేది రెల్లుగడ్డి

1) జడలో పెట్టుకునేది ....

2) తల దువ్వుకోడానికి వాడేది ....

3) కూరలలో వాడేది ....

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు గుణింతాలు చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ృ	ె	ే	ై	ొ	ో	ౌ	ం
వ్వ	వ్వా												
ల్ల	ల్లా												

గవ్వ ....

మల్లెపువ్వు ....

ఆ) గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

మ	అ	ఉ	తో
ల్లె	బ	ల్లి	క
చే	ల	త	వ్వ
దు	వ్వె	న	ము

మల్లె ....

....

....

....

సృజనాత్మకత

అ) కింది చిత్రం గీయండి. రంగులు వేయండి.

www.apteachers.in

ఒత్తుల బుట్ట

P8J2Z1

అక్కకు చుక్కకు 'క' ఒత్తు (్క)

మొగ్గకు సిగ్గుకు 'గ' ఒత్తు (్గ)

మచ్చకు కుచ్చుకు 'చ' ఒత్తు (్చ)

బజ్జికి బుజ్జికి 'జ' ఒత్తు (్జ)

చెట్టుకు పుట్టకు 'ట' ఒత్తు (్ట)

లడ్డుకు గుడ్డుకు 'డ' ఒత్తు (్డ)

అత్తకు దుత్తకు 'త' ఒత్తు (్త)

ముద్దకు సుద్దకు 'ద' ఒత్తు (్ద)

అన్నకు వెన్నకు 'న' ఒత్తు (్న)

కప్పకు చెప్పుకు 'ప' ఒత్తు (్ప)

సబ్బుకు మబ్బుకు 'బ' ఒత్తు (్బ)

అమ్మకు బొమ్మకు 'మ' ఒత్తు (్మ)

అయ్యకు కొయ్యకు 'య' ఒత్తు (్య)

కర్రకు బుర్రకు 'ర' ఒత్తు (్ర)

చెల్లికి పిల్లికి 'ల' ఒత్తు (్ల)

అవ్వకు బువ్వకు 'వ' ఒత్తు (్వ)

కస్సుకు బుస్సుకు 'స' ఒత్తు (్స)

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏమేమి బొమ్మలు ఉన్నాయి?

ఇ) లడ్డు అనేది ఒక తీపి వంటకం, మీకు తెలిసిన మరికొన్ని తీపి వంటకాల పేర్లు చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) కింది పదాలు చదవండి వాటిని పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.



అక్క	-	చుక్క	అన్న	-	వెన్న
మొగ్గ	-	సిగ్గ	సబ్బు	-	మబ్బు
బజ్జి	-	బుజ్జి	అయ్య	-	కొయ్య
లడ్డు	-	గుడ్డు	చెల్లి	-	పిల్లి

(పై పదాలలో హల్లుకు అదే హల్లు ఒత్తుగా వచ్చింది కదా! అలాంటి అక్షరాలను ద్విత్వాక్షరాలు అంటారు.)

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి.


గొడ్డలి


నత్త


కప్ప


కన్ను

ఈ) కింది పదాలు చదవండి.

పిట్ట	పళ్ళెం	గుడ్డు	అమ్మ	దిక్కు	మొగ్గ	బస్సు	పువ్వు
బుట్ట	గొళ్ళెం	లడ్డు	బొమ్మ	మొక్కు	బుగ్గ	లెస్స	నవ్వు

అత్త	కప్ప	పెద్ద	పిచ్చుక	కన్నతల్లి	పూలసజ్జ	మబ్బులు	నెయ్యం
దుత్త	గొప్ప	చద్ది	మచ్చిక	చిన్నపిల్ల	కాలిగజ్జె	డబ్బులు	కయ్యం

ఉ) కింది వాక్యాలు చదవండి. పాఠం ఆధారంగా తర్వాత వచ్చే వాక్యాలు రాయండి.

అక్కకు చుక్కకు 'క' ఒత్తు (్క)

....

ముద్దకు సుద్దకు 'ద' ఒత్తు (్ద)

....

ఊ) గేయం చదవండి. గేయంలో ద్విత్వాక్షర పదాలను గీతలలో రాయండి.

కోతి బావకు పెళ్ళంట, కొండా కోన విడిదంట,	పెళ్ళంట	______
ఎలుకలు పిల్లులు వచ్చాయి. పూలు పండ్లు తెచ్చాయి.	______	______
కుక్కలు నక్కలు వచ్చాయి. బియ్యం, పప్పులు తెచ్చాయి.	______	______
కోడి కొంగ వచ్చాయి, రుబ్బురోలు తెచ్చాయి.	______	______
పప్పులు మెత్తగ రుబ్బాయి. పిండి వంటలు చేశాయి.	______	______
కోతుల పెళ్ళి చేశాయి. కడుపు నిండా మెక్కాయి.	______	______

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలకు అదే ఒత్తులు చేర్చి రాయండి. వాటితో పదాలు రాయండి.

క	గ	చ	జ	ట	డ	ద	న	ప	బ	మ	య	ర	ల	వ
్క														
క్క														

నక్క ....

....

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

సు	ద్ద	ము	క్క
మ	బ్బు	క	దు
త్త	న్నం	న్ను	జు
అ	గ్గి	పె	ట్టె

అగ్గి పెట్టె ....

....

....

....

సృజనాత్మకత

అ) కింది బొమ్మ గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.

E7I7G1

9 మ్యావ్ మ్యావ్!

పిల్లీ! పిల్లీ! ఏమంటావ్?
మ్యావ్! మ్యావ్! మ్యావ్!
కాకీ! కాకీ! ఏమంటావ్?
కావ్! కావ్! కావ్!
కుక్కా! కుక్కా! ఏమంటావ్?
భౌ! భౌ! భౌ!
ఆవూ! ఆవూ! ఏమంటావ్?
అంబా! అంబా! అంబా!
కోడిపుంజూ! ఏమంటావ్?
కొక్కొరొకో! కొక్కొరొకో!
కోకిలమ్మా! ఏమంటావ్?
కుహూ! కుహూ! కుహూ!
మేకా! మేకా! ఏమంటావ్?
మే! మే! మే!
గొర్రే! గొర్రే! ఏమంటావ్?
బే! బే! బే!
బాతూ! బాతూ! ఏమంటావ్?
క్వాక్! క్వాక్! క్వాక్! క్వాక్
కప్పా! కప్పా! ఏమంటావ్?
బెక బెక బెక బెక్!
పామూ! పామూ! ఏమంటావ్?
బుస్! బుస్! బుస్! బుస్!

www.apteachers.in

వినండి - మాట్లాడండి

అ) గేయాన్ని అభినయిస్తూ పాడండి.

ఆ) పాఠం చిత్రంలో ఏఏ జంతువులు, పక్షులు ఉన్నాయి?

ఇ) మీకు తెలిసిన జంతువులు, పక్షులు పేర్లు చెప్పండి?

ఈ) కింది చిత్రం చూడండి. మాట్లాడండి.

చదవండి

అ) పొల్లు (్) అక్షరం ఉన్న పదాలను పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

ఆ) కింది బొమ్మలు చూడండి. పదాలు చదవండి. పాఠంలో పొల్లు (్) ఉన్న అక్షరాలకు '◯' చుట్టండి.



బ	కె	ట్

బకెట్



చ	క్ర	ం

చక్రం

www.apteachers.in

ఇ) కింది బొమ్మలు చూడండి. వాటి అరుపులను పాఠంలో గుర్తించండి. రాయండి.






ఉదా : బెక బెక బెక్ ....

ఈ) ఈ హల్లుల కలయిక తెలుసుకుందాం. పదాలు చదువుదాం.

1. క్ + ర్ + అ = క్ర చక్రం
2. ద్ + ర్ + ఉ = ద్రు చంద్రుడు
3. ర్ + య్ + ఉ = ర్యు సూర్యుడు
4. డ్ + ల్ + ఈ = డ్లీ ఇడ్లీ
5. క్ + ర్ + ఇ = క్రి క్రికెట్
6. ట్ + న్ + అ = ట్న పట్నం
7. శ్ + ర్ + ఈ = శ్రీ శ్రీవిభు



(వీటిలో ఒక హల్లుకు మరొక హల్లు ఒత్తుగా వచ్చింది కదా! అట్లాంటి అక్షరాలను సంయుక్తాక్షరాలు అంటారు.)

ఉ) కింది పదాలు చదవండి.

శ్రీధర్	పవన్	భరత్	సతీష్	ఉత్తమ్	జయంత్
శ్రీకర్	సుమన్	శరత్	నితీష్	గౌతమ్	హేమంత్

కస్తూరి	సావిత్రి	మర్కటం	ప్రతిమ	శ్రీకరం	చైత్రమాసం
దస్తూరి	గాయత్రి	గ్రంథం	ప్రతిభ	శ్రీముఖం	జైత్రయాత్ర

ద్వారం	చెట్లు	పుస్తకం	శుభ్రత	నిర్మలం	ఉత్సవం	మర్కటం
స్వామి	గట్లు	మస్తకం	ప్రదేశం	కల్మషం	సంవత్సరం	కర్కాటకం

సూర్యుడు	ఓర్పు	స్నేహం	ఇష్టం	దర్జీ	కుర్చీ	సర్పం	దుర్గం
అభ్యాసం	తీర్పు	స్నానం	కష్టం	దర్జా	ఖర్చు	కర్పూరం	వర్గం

www.apteachers.in

రాయండి

అ) కింది అక్షరాలను 'పొల్లు' (్) అక్షరాలుగా రాయండి. వాటితో పదాలు రాయండి.

అకారం	క	ఖ	గ	ఘ	చ	ఛ	జ	ఝ	ట	ఠ	డ	ఢ
్												

అకారం	ణ	త	థ	ద	ధ	న	ప	ఫ	బ	భ	మ	య
్												

అకారం	ర	ల	వ	శ	ష	స	హ	ళ	ఱ
్									

గోపాల్
....

రాకెట్
....

ఆ) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

ర్య	ఆ	రా	త్రి	ధా
సూ	ప	ట్నం	అ	గ్రం
చై	త్ర	మా	సం	థం

రాత్రి
....
....
....
....

సృజనాత్మకత

అ) కింది గేయాన్ని పొడిగించి రాయండి. అభినయం చేయండి.

కాకి లాగ నేను కావ్ కావ్ అంటాను. ....
పిల్లి లాగ నేను మ్యావ్ మ్యావ్ అంటాను. ....
కుక్క లాగ నేను ....
మేక లాగ నేను ....

www.apteachers.in

కాలచక్రం

E9L9U7



హరి: అమ్మమ్మా! ఈ రోజు నాకు కథలు చెప్పవా?

అమ్మమ్మ: ఇదిగో! నేనడిగిన దానికి సమాధానం చెబితే కథ చెబుతా! వారానికి ఎన్ని రోజులు?

హరి: నాకు తెలుసు. వారానికి ఏడు రోజులు.

అమ్మమ్మ: అవి ఏంటో చెప్పు.

హరి: ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం, శనివారం.

అమ్మమ్మ: బాగానే చెప్పావే! మరి తిథులు?

హరి: అవి ఏంటి అమ్మమ్మా!

అమ్మమ్మ: చెబుతాను విను. నెలకు రెండు పక్షాలు ఉంటాయి. ఒక పక్షమంటే పదిహేను రోజులు. ఒక్కో రోజుకు ఒక్కో పేరు ఉంటుంది. వీటినే **తిథులు** అంటారు. ఇందులో మొదటి తిథి పాడ్యమి. పాడ్యమి నుండి అమావాస్య వరకు చంద్రుని కళ తగ్గుతూ వస్తుంది. అమావాస్య రోజు చంద్రుడు అసలు కనిపించడు. ఈ పదిహేను రోజులను **కృష్ణపక్షం** అంటారు. అమావాస్య తరువాత పాడ్యమి నుండి పౌర్ణమి వరకు చంద్రుని కళ పెరుగుతూ వస్తుంది. పౌర్ణమి రోజు చంద్రుడు నిండుగా కనిపిస్తాడు. దీనిని **శుక్లపక్షం** అంటారు.

హరి: నాకు తిథులు నేర్పవా అమ్మమ్మ!

అమ్మమ్మ: అయితే చెప్పు. పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్ఠి, సప్తమి, అష్టమి, నవమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య లేదా పౌర్ణమి.

హరి: అంటే అమావాస్య లేదా పౌర్ణమి తరువాత పాడ్యమి నుండి చతుర్దశి వరకు ఈ తిథులు వస్తూ ఉంటాయి కదా!

అమ్మమ్మ: అవును. అలాగే మనకు నక్షత్రాలు 27.

హరి: అమ్మమ్మా! నా నక్షత్రం మృగశిర అని అమ్మ చెప్పింది. నాకు అవి కూడా నేర్పు.

అమ్మమ్మ: చెబుతాను విను. అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆర్ద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పూర్వఫల్గుణి (పుబ్బ), ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి.

హరి: నేను బడిలో మా స్నేహితుల నక్షత్రాలు అడిగి తెలుసుకుంటాను. అలాగే నేను ఇవన్నీ నేర్చుకుని మా స్నేహితులకూ నేర్పుతాను.

అమ్మమ్మ: అలాగయితే నీకు రోజూ ఒక కథ చెబుతాను.

N1U8E6

www.apteachers.in

పద్య రత్నాలు

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగపడక వివరింప దగున్!
గని కల్ల నిజము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ!

భావం :- ఎవరేమి చెప్పినా వినాలి. వినగానే తొందరపడి ఏదో ఒకటి చేయకూడదు. బాగా ఆలోచన చేయాలి. అలా చేసి నిజమో, అబద్ధమో తెలుసుకొన్న వాడే బుద్ధిమంతుడు.

ఏరకుమీ కసుగాయలు
దూరకుమీ బంధుజనుల దోషము సుమ్మీ!
పారకుమీ రణమందున
మీరకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ!

భావం :- రాలిన పిందలను ఏరవద్దు. బంధువుల తప్పులు ఎంచి దూషించరాదు. యుద్ధ రంగం నుండి పారిపోరాదు. గురువుల మాటను జవదాటరాదు.

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

భావం :- మనిషిలో ఉన్న కోపమే అతనికి శత్రువు. వెలుపలి శత్రువులవసరం లేదు. మనిషిలో ఉన్న శాంతమే అతనికి రక్షణ. అతనిలో ఉన్న దయయే అతనికి బంధువు. తను సంతోషంగా ఉంటే అదే స్వర్గం. తన దు:ఖమే నరకం. తన మంచి చెడ్డలకన్నిటికీ తనే బాధ్యుడన్నమాట.

సిరిదా వచ్చిన వచ్చును
సలలితముగ నారికేళ సలిలము భంగిన్
సిరిదా బోయిన బోవును
కరి మ్రింగిన వెలగపండు కరణిని సుమతీ!

భావం :- సంపద వచ్చేటప్పుడు టెంకాయలోని నీరులాగ తెలియకుండా వస్తుంది. సంపద పోయేటప్పుడు ఏనుగు మింగిన వెలగపండులోని గుజ్జువలె మాయమైపోతుంది. అంటే సంపద వచ్చేటప్పుడు ఎలా మనకు తెలియకుండానే వస్తుందో, పోయేటప్పుడు అలాగే తెలియకుండానే పోతుంది.

www.apteachers.in

పద్య రత్నాలు

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
అపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడె నేర్పరి సుమతీ!

భావం :- మంచి చేసిన వారికి మంచి చేయడం గొప్పకాదు. హాని చేసిన వారికి ఇంతకు ముందు వారు చేసిన చెడు గురించి ఆలోచించక ఉపకారం చేసేవాడే నేర్పుకలవాడు.

కూరిమి గల దినములలో
నేరము లెన్నడును గలుగ నేరవు మరియా
కూరిమి విరసంబైనను
నేరములే తోచుచుండు నిక్కము సుమతీ!

భావం :- పరస్పరం స్నేహం ఉన్న రోజుల్లో నేరాలు ఎప్పుడూ కనిపించవు. ఆ స్నేహం చెడగానే అన్నీ తప్పులుగానే కనిపిస్తాయి. ఇది నిజం.

నడువకుమీ తెరువొక్కట
కుడువకుమీ శత్రునింట కూరిమి తోడన్
ముడువకుమీ పరధనముల
నుడువకుమీ యొరుల మనసు నొవ్వగ సుమతీ!

భావం :- తోడు లేకుండా ఒంటరిగా దారిలో నడవవద్దు. శత్రువు ఇంటిలో స్నేహంగా భోజనం చేయవద్దు. ఇతరుల సొమ్ము కాజేయవద్దు. ఎదుటి వారి మనసు నొచ్చుకునేటట్లు మాట్లాడవద్దు.

ఆకొన్న కూడె యమృతము
తా కొందక యిచ్చువాడె దాత! ధరిత్రిన్
సోకోర్చువాడె మనుజుడు
తేకువ గలవాడె వంశతిలకుడు సుమతీ!

భావం :- ఆకలిగా ఉన్న వేళలో దొరికిన అన్నం ఎలా ఉన్నా అది అమృతమే. అడిగిన వెంటనే అడ్డు చెప్పక వెనకాడక ఇచ్చేవాడే దాత. కష్టాలు ఓర్చుకొను వాడే మనుష్యుడు. సాహసం కలిగిన వాడే వంశోద్ధారకుడు.